ప్రజాశక్తి
శనివారం 2 ఆగస్టు 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రులు డాక్టర్ స్వామి, గొట్టిపాటి , టిడిపి నాయకులు

నేడు 'సూపర్ సిక్స్' లో మూడో హామీ అమలు

- రైతుల ఖాతాల్లోకి నగదు వేయనున్న సిఎం చంద్రబాబు
- జిల్లాలో 2,68,165 మందికి రూ.182.74 కోట్లు లబ్ధి
- జిల్లా హామీలపై ఏం చెబుతారోనన్న ఆశ

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

కూటమి పార్టీలు ఎన్నికలకు ముందు ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాల్లో మూడో హామీ శనివారం అమలు కానుంది. అన్నదాతకు సుఖీభవ పథకానికి సంబంధించిన నగదును దర్శి సమీపంలోని వీరాయపాలెంలో నిర్వహిస్తున్న సభ నుంచి సిఎం చంద్రబాబు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. దీపావళి రోజున మూడు ఉచితగ్యాస్ సిలిండర్ల పథకం అమలులోకి వచ్చింది.గత నెలలో తల్లికివందనం పథకానికి సంబంధించిన నగదును తల్లులు ఖాతాల్లో జమ చేశారు. ఇపుడు అన్నదాత సుఖీభవ పథకం తెరపైకి వచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దశలవారీగా రైతులకు పెట్టుబడి సాయం అందించనున్నాయి. ఖరీఫ్‌సీజను ఈనెలాఖరుతో ముగియనుంది.రబీ సీజన్ కూడా మొదలు 3లో



కేక్ కట్ చేస్తున్న వైసిపి నేతలు

ఘనంగా 'అన్నా' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మార్కాపురం

గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి అన్నా వెంకట రాంబాబు జన్మదిన వేడుకలు మార్కాపురం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు అందుబాటులో లేరు. కార్యకర్తలు, అభిమానులు ఈ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. మిఠాయిలు పంపిణీ చేశారు. అన్నా రాంబాబును వచ్చే ఎన్నికల్లో గెలిపించుకోవాలని, కష్టపడి పని చేయాలని కార్యకర్తలు, నాయకులు ప్రతిన బూనారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ పోరెడ్డి చెంచిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీ కృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్ షేక్ సలీం, బట్టగిరి తిరుపతిరెడ్డి, నలబోతుల కొండయ్య, బుర్రి చిన్న వెంకటేశ్వర్లు, శింగారెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ బెల్ట్ విజేతకు అభినందనలు

బ్లాక్ బెల్ట్ విజేతను అభినందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పొదిలి

ఇటీవల ఒంగోలులో జరిగిన కరాటే పోటీలలో పొదిలికి చెందిన విద్యార్థిని షేక్ సుమయ ఫాతిమా బ్లాక్ బెల్ట్ సాధించింది. ఈ సందర్భంగా శుక్రవారం విశ్వనాథపురం రాజు క్లినిక్‌లో జరిగిన అభినందన కార్యక్రమంలో పీఎంపీ డాక్టర్ కటారి భరత్‌చంద్ర, కరాటే విద్యార్థిని సన్మానించి రెండు వేల రూపాయలు పారితోషికం అందజేశారు. సుమయ ఫాతిమా చిన్ననాటి నుంచి శ్రమించి కృషి చేసి బ్లాక్ బెల్ట్ సాధించటం అభినందనీయమన్నారు. కరాటే నేర్చుకునేందుకు ప్రోత్సహించిన తల్లిదండ్రులను, బాజీని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ చినరాజు, టిడిపి నాయకులు షేక్ మస్తాన్, ఈసంపల్లి కాసింపీరా, మేకల పవన్ పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినవి

ప్రకాశం జిల్లా కంభం మండలం, కంభం గ్రామానికి చెందిన పఠాన్ షోయబ్ ఖాన్ తండ్రి పఠాన్ రషీదుల్లా ఖాన్ హౌస్ నెంబర్ నెంబర్ 9-66సి, నాయబ్ వీధి కంభం. 26/07/2025వ తేదీన నాయబ్ వీధిలోని మా ఇంటి నుండి కంభంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ సమీపంలోని జిరాక్స్ సెంటర్‌కి వెళ్తుండగా నాపాస్పోర్టు (నెంబర్ S2672997) పోయినది.. ఎవరికైనా దొరికినచో ఈనెంబర్ గల ఫోన్‌నెంబర్‌ను సంప్రదించగలరు..

ఇట్లు
పఠాన్ షోయబ్‌ఖాన్
తండ్రి పఠాన్ రషీదుల్లాఖాన్
కంభం ప్రకాశం జిల్లా
ఫోన్ నెంబర్ 8985145541

రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ పోయినవి

ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం మూలగుంటపాడు నివాసి మాలపాటి సుబ్బరామిరెడ్డి కుమారుడు ప్రభాకర్ రెడ్డి గారి ఇచ్చిన సంజయ్ మేరకు యావన్మందికి తెలియజేయడమేమనగా. మా క్లైంట్ ప్రకాశం జిల్లా ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ వెంగముక్కలపాలెం పంచాయతీ మామిడి పాలెం గ్రామ సర్వేనెంబర్ 176/1B యందలి ఏ 1.20 సెంట్లులో వేసిన ప్లాను దాఖలు ప్లాట్ నెంబర్ 3ను కొనుగోలు చేసి పూర్తి హక్కు అనుభవం లో కలిగి ఉండినారు. తేదీ 07- 07 -2025 నాడు మా క్లైంట్ ఒంగోలు నుంచి సింగరాయకొండకు పోతున్న ప్పుడు టంగుటూరు గ్రామంలో వెళ్లేసరికి పైన తెలిపిన ప్లాటుకు సంబంధించి రిజిస్టర్ విక్రయ పత్రం నెంబర్ 3589/2004 నూ పోగొట్టుకొని ఉండి దానిమీద టంగుటూరు పోలీసు వారికి కూడా ఫిర్యాదు చేసి ఉండినారు. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఒంగోలు సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో తేదీ 08- 07 -2004 నాడు రిజిస్టర్ కాబడిన దస్తావేజు నెంబర్ 3589/2004 నెంబర్ గల దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల మా క్లైంట్ కూ గాని మాకు గాని తెలియవలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు
ఇనకొల్లు వెంకటేశ్వర్లు
చెక్క బాల చెన్నయ్య
పెన్నా నాగరాజు
అడ్వకేట్, ఒంగోలు
సెల్ నెంబర్. 94402 42233
99667 99889

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం ఇంకొల్లు గ్రామానికి చెందిన కసుకుర్తి ప్రభుదేవ్ తండ్రి ధనరాజు కు సంబంధించి, బాపట్ల జిల్లా మార్టూరు మండలం, మార్టూరు సబరిజిస్టార్ లో రిజిస్టార్ చేయబడిన, 2859/20-6-2018 డాక్యుమెంట్ నెంబర్కు సంబంధించి బల్లికురవ మండలం రాజుపాలెం గ్రామ పంచాయితీ రాజుపాలెం రెవిన్యూ పరిధిలో గల గ్రామపంచాయతీ మరియు రెవెన్యూ పరిధిలోగల సర్వే నెంబరు 774-1లో 280 చదరపు గజముల విస్తీర్ణం కు చెందిన, మరియు డాక్యుమెంట్ నెంబర్: 2860:20-6-2018, మార్టూరు సబ్ రిజిస్టర్ బల్లికురవ మండలం రాజుపాలెం రెవిన్యూ, గ్రామపంచాయతీ లో గల సర్వేనెంబర్ 774 -1లో 284.4 గజములకుచెందిన స్థలముకు సంబంధించిన దస్తావేజులు పోయినవి. అలానే ఇంకొల్లు మండలం ఇంకొల్లు గ్రామానికి చెందిన యాజల అశోక్ S/o జయరావుకు సంబంధించి మార్టూరు సబరిజిస్టార్ పరిధిలోని డాక్యుమెంట్ నెంబర్:2861: సర్వేనెంబర్: 774/1లో బల్లికురవ మండలం, రాజుపాలెం రెవెన్యూ పంచాయతీ పరిధిలోగల 188.6 గజముల కు సంబంధించిన దస్తావేజులు ఇంకొల్లులో అంబేద్కర్‌నగర్ నుంచి ఆటోలో బస్‌స్టాండ్‌కు వచ్చుచుండగా పోయినవి. అవి దొరికిన వారు ఈ క్రింది అడ్రస్కు లేక సెల్ నెంబర్కు గాని ఇంకొల్లు పోలీస్ స్టేషన్‌లో కానీ ఇవ్వవలసినదిగా ప్రార్థన.

ఇట్లు
కసుకుర్తి ప్రభుదేవ్
S/o జయరాజు
ఇంకొల్లు.
సెల్ నెంబర్.9493045172.

వేలం ప్రకటన
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP 54/2024
in
OS 109/2021

Between :-
మోటుపల్లి అనురాధ ..... DHR
V/s
అద్దంకి రత్తమ్మ వగైరాలు ......JDR's

పై నెంబరు EP లోని JDRS వద్ద నుండి రావలసిన decree బాకీని రాబట్టుకొను నిమిత్తం, EP షెడ్యూలు దాఖల స్థిరాస్థిని పర్చూరు జూనియర్ సివిల్‌జడ్జివారి కోర్టులోది:11-08-2025న ఉదయం 10:30 ని.ల నుండి సాయంత్రం 5 గంటలలోగా బహిరంగవేలము వేయుదురు, వేలం నందు పాల్గొనదలచిన వారు పై తెల్పిన తేదీన పై కోర్టు నందు హాజరుఅయి షరతులకు లోబడి వేలం లో పాల్గొనవచ్చును అని ఇందుమూలంగా తెలియ జేయడమైనది.

షెడ్యూలు

Iteam No-I
Bapatla District-old prakasem (Dist) yaddanapudu Mandal -poluru village -An Extent of Ac 2=24 cents in SNO. 631/B1 and An Extant of Ac 0=77 Cents in S.NO 631/A1 Total admeasuring an extent of Ac 3=01 Cents of Dry Land constitute a single plot-belonged to (Late) Addanki Lakshmi Narayana lying in the hands of JDRs 1to 4 situated within the following boundaris:-
East: Land belonged to Addanki Rama Subbarao
South: R&B Road
west: Land belonged to Talluri pullaiah and other's
North: Land belonged to Kavala Yellamanda
DHR Value :-Rs 3,00,000/- per acra
Amin Value:- Rs 48,00,000/-
SRO value :- Rs 11,43,800/-

Iteam No II
Bapatla district -old prakasam (Dist) - yeddanapudi(Mandal) Yaddanapudi Village - An Extent of AC O=95 Cens in SNO-134/3A belonged to (Late)-Addanki Lakshmi Narayana lying in the hands of JDRs 1to 4 situated with in the following boundaries :-
East:- Land belonged to Balina veeraiah
South:- Land balonged to Talluri pullaiah
West:- Land belonged to Moparthi Yellamanda
North:- Vagu
DHR Value :-Re 3.00,000/- par acra
Amin Value :-Re 16,00,000/-
SRO Valve :-Rs 4,18,000/-

వేలం తేది :- **11-08-2025**
ఫర్దర్ హియరింగ్ : **18-08-2025**

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
DHR తరుపు న్యాయవాది
పర్చూరు
Cell No:- 9440638201

అఫిడవిట్టు

బాపట్ల జిల్లా చీరాల మండలం పేరాల గ్రామంలోని సంకావారివీధి డోరు నెం.11-1-6రు కాపురస్థుడు ఆరె సుబ్బరామిరెడ్డి గారి కుమారుడు ఆరె శ్రీనివాసరెడ్డి అను నేను వ్రాయించి యిచ్చిన అఫిడవిట్టు.

నాకు నెం.B1865441 గల పాస్పోర్టు కలదు. సదరు పాస్పోర్టు నందు నా పేరు ఆరె శ్రీనివాసరెడ్డి (ARE SRINIVASA REDDI) అని నమోదు కాబడియున్నది. కాని నాయొక్క ఆధార్‌కార్డ్ నెం. 3799 9431 9338 నందు నాపేరు ఆరె శ్రీనివాసరెడ్డి (ARE SRINIVASA REDDY) అని నమోదు కాబడి యున్నది. పాస్ పోర్టులో ఉన్న పేరు, మరియు ఆధార్ కార్డు నందు నమోదు కాబడిన పేరు రెండు నావే. పై నేను తెలిపిని విషయములన్నియూ వాస్తవములు. ఇది నా సమ్మతిన వ్రాయించి యిచ్చిన అఫిడవిట్టు.

BEFORE THE PRAKASAM DISTRICT MOTOR VEHICLES ACCIDENTS AND CLAIMS TRIBUNAL
IN THE COURT OF THE FAMILY JUDGE CUM ADDL. DISTRICT JUDGE COURT: ONGOLE:
I.A No. 1639/2023
in
M.V.O.P No. 35/2022

Between
Bodanapu Lakshmi Reddy .....Petitioner
And
Kovelakuntla Malik Basha and others ....Respondents

To:
R2). Prasanna Lorry Transport rep by its proprietor Potti Koteswara Rao D.No. 46-189-211/A/202. Sri Krishna Nagar,Ongole Town, Prakasam District-523001.(Owner of Ashok Leyland Lorry bearing no: AP27UB3459).

పై ఒ.పి లోని పైపిటిషనులో కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు పలుమార్లు నోటీసులు పంపియున్ననూ,మీకు పైపిటిషనులో నోటీసులు అందనందున పత్రికా ప్రకటన ద్వారా మీకు నోటీసు కొరకు కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. కావున మీరు 20-08-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేక మీ లాయరు గారి ద్వారా గాని పై పిటిషనులో కోర్టు వారి ఎదుట హాజరుపడి పై ఒ.పిలో పై పిటిషను విషయమై మీ ఆక్షేపణలను తెలియజేసుకొనగలరు, లేనియడల పై ఒ.పిలో పై పిటిషను విషయమై మీ పరోక్షమున తీర్మానింపబడునని ఇందుమూలంగా మీకు రూఢీగా తెలియ జేయడమైనది.

వాయిదా తేది: 20.08.2025
ఉదయం 10.30 నిమిషములకు

ఇట్లు
విరిగినేని నరసింహారావు.
జాజుల మాధురి, కొమ్మాలపాటి ప్రమీలారాణి
Ch.బాబురావు, P. వెంగళరావు,
S. మమత,
పిటిషనరు తరపు న్యాయవాదులు,
ఒంగోలు.
Ph: 9440077226

లింకు దస్తావేజులు పోయినవి

షేక్ మౌలాలి, తండ్రి: ఆదంబుడే అను నా తాలూకు ఆస్తికి సంబంధించి నెం.2172/2003 నెంబరు గల లింకు దస్తావేజును తీసుకొని ది.11.06.2025వ తేదీన పర్చూరు నుండి చిలకలూరిపేటకు వస్తుండగా మార్గమధ్యంలో అన్నంబోట్లవారిపాలెం గ్రామం వద్ద పోయినది. వెతికినను దొరకలేదు. దస్తావేజు దొరికిన వారు దయచేసి నాకు అందజేయవలసినదిగా మనవి.
చిరునామా: షేక్ మౌలాలి,
చిలకలూరిపేట పట్టణం, పల్నాడు జిల్లా.
సెల్: 9030256393.

NOTICE
IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION):: MARKAPUR
I.A No.587/2023
in
O.S.No. 20/2022

Between:
Annapureddy Pedda Alluramma ...Petitioner/Plaintiff
And
1)Kunduru Chinna Alluramma,
2)Nenu Alluri Reddy,
3)Telukutla Bala Alluramma,
4)Nune Aruna,
5)Boyapati Sai Ram Reddy,
6)The Karur Vysya bank Ltd. Rep. by it's Branch Manager,
7)Syndicate Bank, Rep. by The Chief Manager,
8)The M/s Sri Sai Venkata Auto Garage and Servicing center Rep. by it's Partner Avula Srunivasa Reddy,
9)Kurra venkateswarulu,
10)Bangalore Ayengar Bakery & Sweets, Rep. by its Authorized Person,
11)Life Style Furniture, Rep. by its Authorized Person,
12)Anitha Auto Mobiles, Rep. by its Authorized Person
......Respondents/Defendants

To,
R4) :Nune Aruna, W/o.Nune Alluri Reddy, R/o. Door No.11/75, College Road, Markapur,Markapura Mandal, Prakasam Dt-523316.(Proposed Party),
R-8:M/s.Sri Sai Venkata Auto Garage and Servicing Centre, College Road, Markapur Town, Prakasam Dist., Rep. by its Partner Sri Avula Srinivas Reddy,S/o. Ramanukula Reddy, R/o. Markapur town, Prakasam Dist.(Proposed Party)

పై నెంబరు దావాలోని ఐ.ఎ.లో 4 & 8 వ రెస్పాండెంట్లు అయిన మీకు పైకోర్టు వారి నుండి నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈపేపరు ప్రకటన ద్వారా తెలియ జేయమని శ్రీకోర్టువారు ది.20-08-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం. 10-30ని.లకు పైకోర్టువారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గలఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో సదరు పిటీషను మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం //
వాయిదా తేది.20-08-2025

యల్.శ్రీహర్ష,
టి.శివ ప్రసాద్,
పిటీషనరు/ వాది తరపు అడ్వకేట్స్,
మార్కాపురం,
సెల్:98858 39333

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION), NARASARAOPET
I.A. 300/2022 IN I.A. 38/2016
IN O.S. 423/2007

Shaik Kasimbee ... Petitioner/ Plaintiff
Shaik Shameem and others
... Respondents/ Defendants

To,
R11 : Gunda China Anka Rao, S/o Anjaiah, R/o Piduguralla.
R12 : Tanniru Ankamma S/o Rama Rao, Inkollu, Parchuru.
R14 : Shaik Shabbir, S/o Mastan, 16-16-32, Ali Nagar, Sangadigunta, Guntur.

పై నెంబరులో పిటీషనర్ objection ను received చేసుకోమని పై నెంబరు పిటీషన్ దాఖలు చేసి సదరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున ఈ పేపరు నోటీసు ద్వారా పై కోర్టువారి ఎదుట ది. 20-8-2025 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది : 20-8-2025

నరసరావుపేట.
ది.2-8-2025 **ఎన్.లక్ష్మీనారాయణ,**
అడ్వకేట్ ఫర్ పిటీషనర్/ప్లెయింటిఫ్.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION), NARASARAOPET
I.A. 302/2022 IN I.A. 38/2016
IN O.S. 423/2007

Shaik Kasimbee ... Petitioner/ Plaintiff
Shaik Shameem and others
... Respondents/ Defendants

To,
R11 : Gunda China Anka Rao, S/o Anjaiah, R/o Piduguralla.
R12 : Tanniru Ankamma S/o Rama Rao, Inkollu, Parchuru.
R14 : Shaik Shabbir, S/o Mastan, 16-16-32, Ali Nagar, Sangadigunta, Guntur.

పై నెంబరులో పిటీషనర్ send for amounts కొరకు పిటీషన్ దాఖలు చేసి సదరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున ఈ పేపరు నోటీసు ద్వారా పై కోర్టువారి ఎదుట ది. 20-8-2025 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది : 20-8-2025

నరసరావుపేట.
ది.2-8-2025 **ఎన్.లక్ష్మీనారాయణ,**
అడ్వకేట్ ఫర్ పిటీషనర్/ప్లెయింటిఫ్.

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (SENIOR DIVISION), NARASARAOPET
I.A. 303/2022 IN I.A. 38/2016
IN O.S. 423/2007

Shaik Kasimbee ... Petitioner/ Plaintiff
Shaik Shameem and others
... Respondents/ Defendants

To,
R11 : Gunda China Anka Rao, S/o Anjaiah, R/o Piduguralla.
R12 : Tanniru Ankamma S/o Rama Rao, Inkollu, Parchuru.
R14 : Shaik Shabbir, S/o Mastan, 16-16-32, Ali Nagar, Sangadigunta, Guntur.

పై నెంబరులో పిటీషనర్ sale of item No.11 ని వేలం నిమిత్తం పిటీషన్ దాఖలు చేయగా సదరు పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు తీసుకోనందున ఈ పేపరు నోటీసు ద్వారా పై కోర్టువారి ఎదుట ది. 20-8-2025 తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది : 20-8-2025

నరసరావుపేట.
ది.2-8-2025 **ఎన్.లక్ష్మీనారాయణ,**
అడ్వకేట్ ఫర్ పిటీషనర్/ప్లెయింటిఫ్.

ప్రజాశక్తి 3
శనివారం 2 ఆగస్టు 2025

స్మార్ట్ మీటర్ల బిగింపును నిలిపివేయాలి

సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు

ప్రజాశక్తి-చీమకుర్తి

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక చీమకుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పేర్కొన్నారు. స్థానిక పంగులూరి కృష్ణయ్య భవనంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి పల్లాపల్లి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విద్యుత్

మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

రంగం ప్రైవేటుకరణలో భాగంగా ఆదాని కంపెనీకి స్మార్ట్ మీటర్ల బిగింపును రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిందని పేర్కొన్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపు విద్యుత్ వినియోగదారులందరికీ ప్రమాదకరమైన చర్య అన్నారు. ఆగస్టు 5న విద్యుత్ కార్యాలయాలు ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో జ వివి జిల్లా నాయకులు చలువది రమేష్, సిఐ టియు నాయకులు శీలం ఆదినారాయణ, ఇట్ల నాగయ్య, కెవిపిఎస్ నాయకులు ఆర్.రాంబాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు బి.డేవిడ్రాజు, మరియదాసు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు, తొట్టెం పూడి రామారావు, రైతు సంఘం నాయకులు కొల్లూరి వెం కటేశ్వర్లు, నల్లూరి కృష్ణయ్య, ఎం.ఆంజనేయులు, బి.భాస్కర్ పాల్గొన్నారు.

పామూరు: ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని నెల్లూరు రోడ్డులో ఉన్న దుకాణాలను స్మార్ట్ మీటర్ల రీడింగ్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు షేక్ ఖాదర్ భాషా మాట్లాడుతూ గత మీటర్లకు ఇప్పుడు బిగించిన మీటర్లకు వ్యత్యాసం కనిపిస్తుందని దుకాణాల

పామూరులో దుకాణదారుడితో మాట్లాడుతున్న నేతలు

యజమానులు వారి వద్ద వాపోయారు. వెంకటేశ్వర వెల్డింగ్ షాప్‌లో గతంలో రూ.11 వేలు వస్తే ప్రస్తుతం స్మార్ట్ మీటర్ల వల్ల రూ.41 వేలు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న దుకాణాలు, కూలింగ్ షాపుల్లో గతంలో రూ.వెయ్యి వస్తే ప్రస్తుతం రూ.2 వేలు వస్తుందని తెలిపారు. యజమానులకు తెలియకుండా రాత్రి రాత్రి మీటర్లు బిగించారని దుకాణ యజమానులు నాయకులు ముందు వాపోయారు. ఈ సర్వే కార్యక్రమంలో షేక్ అల్లాబక్ష, యాట వీరనారాయణ, చల్ల వెంకటేశ్వర్లు, సయ్యద్ గౌస్ బాషా , పంచాయతీ వార్డు నెంబర్ షేక్ ఇస్మాయిల్, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు జాలా అంజయ్య

ప్రజాశక్తి- సీఎస్‌పురం రూరల్

కార్మికులు ఐకమత్యంతో పోరాటాలు చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని, కార్మికుల హక్కులను కాపాడుకోగలమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు జాలా అంజయ్య అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభ గుర్రం లక్ష్మయ్య అధ్యక్షతన శుక్రవారం సీఎస్‌పురంలో జరిగింది. ముందుగా వ్యవసాయ కార్మిక సంఘం జెండాను ఎస్.అంకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో పేదలు, కూలీల గురించి పట్టించుకోకుండా కోటీశ్వరుల సంపద పెరగడానికి కృషి చేస్తున్నారన్నారు. కూలీల సంక్షేమం

మాట్లాడుతున్న జాలా అంజయ్య

కోసం 2004లో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ పథకాన్ని రద్దు చేసేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని, ఈ పథకానికి అవసరమైన మేర నిధులు కేటాయించకుండా కోత విధిస్తూ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, పేదల ఆదాయం మాత్రం పెరగడం లేదన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఊసా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో నివాసయోగ్యం కాని చోట, గ్రామాలకు వెలుపల ఇళ్ల స్థలాలు ఇచ్చారని లబ్ధిదారులు వాటిని తిరస్కరించారని, ప్రస్తుత టిడిపి పాలనలో పేదలకు ఇంటి స్థలాలు మాటే ఎత్తడం లేదు అన్నారు. పేదలు నిర్మించుకున్న గృహాలను అధికారులు కూల్చివేస్తుంటే వ్యవసాయ కార్మిక సంఘం తరఫున ఆ ప్రయత్నాన్ని నిలువరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె.మాల్యాద్రి, బడుగు వెంకటేశ్వర్లు, ఎస్.తిరుపతి రెడ్డి, ఊసా రాజ్యలక్ష్మి, ఎం.రత్నారెడ్డి, బి జె రత్నం, నరసింహులు, రమణయ్య, కొండలరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి

శింగరాయకొండలో పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శుక్రవారం శింగరాయకొండలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా లక్షా 8వేల 206 మందికి స్పౌజ్ పింఛన్లు అందిస్తున్నామన్నారు. శింగరాయకొండ పంచాయతీ సచివాలయం పరిధిలో 52 మందికి స్పౌజ్ పింఛన్లు ఇస్తున్నట్లు మంత్రి వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. రాత్రి సమయంలో శింగరాయకొండకు బస్సులు రావటం లేదని ఇటీవల పత్రికల్లో వచ్చిన విషయాన్ని చదివానని దానిపై అతి త్వరలోనే అధికారులతో మాట్లాడి ప్రతి బస్సు బస్టాండుకు వచ్చే విధంగా చూస్తానన్నారు. ఈనెల 13న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మా నాయక్, తహశీల్దార్ పుల్లారావు, ఎంపిడివో జీవీ కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి ఎస్.జగదీష్, వేల్పుల సింగయ్య, షేక్ సంధానిభాష, కూనపరెడ్డి వెంకటసుబ్బారావు, చీమకుర్తి కృష్ణ, సుదర్శి ప్రసాదరావు, ఇమ్మడిశెట్టి రామారావు, మించల బ్రహ్మయ్య, కొత్తూరి శ్రీరంగనాయకులు, కోట శ్రీనివాసరావు, జనసేన అధ్యక్షులు అయినా బత్తిన రాజేష్ తదితర అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు.

పింఛను నగదు అందజేస్తున్న మంత్రి స్వామి

సింగపూర్ పర్యటనలో చంద్రబాబును కలిసిన రాజశేఖర్ రెడ్డి

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ : సింగపూర్ 4 రోజుల పర్యటనలో సిఎం చంద్రబాబు ఎకో టూరిజమ్, బయో డైవర్సిటీ వంటి విషయాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీల మేనేజర్లు చంద్రబాబును కలిసి మాట్లాడారు. ఈ క్రమంలో ఒంగోలుకు చెందిన ఎన్ రాజశేఖర్‌రెడ్డి సింగపూర్ లో కెపిమెర్ కంపెనీకి మేనేజరుగా ఉన్నారు. ఈయన సిఎం చంద్రబాబును కలిశారు. రాజశేఖర్ రెడ్డి నాన్న నరహరి సుబ్బారెడ్డి తెల్లబాడు హై స్కూల్ స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు.

చంద్రబాబుతో రాజశేఖర్‌రెడ్డి

సాగులో యాజమాన్య పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి-రాచర్ల : మండల పరిధిలోని యడవల్లిలో జిల్లా వనరుల కేంద్రం, ప్రధాన మంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన-2025 పథకం ద్వారా ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే పంటలలో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేస్తున్న పథకాలు, విత్తనాల సరఫరా, క్రాప్ ఇన్సూరెన్స్, పంట నమోదు గురించి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయధికారి వి. వెంకట శేషమ్మ మాట్లాడుతూ భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలన్నారు. అనంతరం వివిధ పంటల్లో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్ధతులు గురించి ముద్రించిన కరదీపికలను రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ శ్రీనివాసరెడ్డి, విఎఎ నందిని, రైతులు పాల్గొన్నారు.

కరదీపికలు అందజేసిన అధికారులు

నేడు 'సూపర్‌సిక్స్' లో మూడో హామీ అమలు

కానుంది. రైతులకు పెట్టుబడి అవసరం ఉంది.ఈ నేపథ్యంలో ఎట్టకేలకు రైతుల ఖాతాల్లో నగదు వేస్తున్నారు. ఈపథకం కింద జిల్లాలో 2,68,165 మంది రైతులకు రూ.182.74 కోట్ల మేర లబ్ధి చేకూరనుంది. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం ఒక్కోరైతుకు రూ.5వేలు చొప్పున రూ.134.08కోట్లు జమ చేయనుంది. పిఎం కిసాన్ పథకం కింద రూ.2వేలు చొప్పున రూ.48.66 కోట్లు జమ కానున్నాయి. రెండు కలిపి రూ.182.74 కోట్లు రైతుల ఖాతాల్లో జమకానున్నాయి. ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేయనున్నారు. దర్శి నియోజకవర్గం తూర్పువీరాయపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న సభలో సిఎం చంద్రబాబు బటన్‌నొక్కి రైతుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని లాంఛనంగా చేపడతారు. సిఎం చంద్రబాబు సభకు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా మంత్రి వీరాంజనేయస్వామి జిల్లా కలెక్టర్ అన్సారియా, టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మితో కలిసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం నాడు తూర్పువీరాయపాలెం సందర్శించారు. ఆయన కూడా ఏర్పాట్లు పర్యవేక్షించారు. సభకు రైతులను సమీకరించనున్నారు. ఇక జిల్లాకు సిఎంచంద్రబాబు వస్తున్న తరుణంలో జిల్లాకు ఇచ్చిన హామీలపైనా చర్చ సాగుతోంది. ఎన్నికల సమయంలో జిల్లాకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదు. గతంలో జిల్లాకు వచ్చినపుడు వాటిని చేస్తామంటూ మరోసారి హామీ ఇచ్చారు. అవేవీ ముందుకు సాగలేదు. ఎమ్మెల్యేలు అవకాశం ఉన్నపుడల్లా సిఎం చంద్రబాబును కలిసి వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నారు. నిధులు కేటాయించాలని కోరుతున్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు హామీ అమలు కాలేదు. ఇపుడు ఆయన ఆ హామీ ఉన్న పరిధిలోకే వస్తున్నారు. మార్కాపురం జిల్లా కోసం నేతలూ ఎదురు చూస్తున్నారు. ప్రజానీకం లోనూ ఆకాంక్షలున్నాయి. ఇటీవలే దీనిపై మంంత్రులతో కమిటీ వేశారు.ఇంత వరకూ ఆ కమిటీ జిల్లా వైపు కన్నెత్తి కూడా చూడలేదు. ఈ అంశంపై సిఎం చంద్రబాబు మరోసారి ఇక్కడ స్పష్టత ఇవ్వాల్సి ఉంది.వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ప్యాకేజీలు రాలేదు. ప్రాజెక్టు పనులు పూర్తయితేనే నీళ్లవచ్చే అవకాశం ఉంది. ఆ దిశగా గత ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. ఏడాదిగా కూటమి ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగానే ఉంది. గతంలో ఏడాది లోపు ప్రాజెక్టును పూర్తిచేస్తామని ప్రకటించిన మంత్రులు ఇపుడు దీన్ని 2026 నాటికి పూర్తిచేస్తామని గడువుపెంచారు. నిధుల కొరతే వెలిగొండకు పెద్దగుదిబండగా మారింది. మొన్న దోర్నాల వెళ్లిన మంత్రులు వెలిగొండపైనా, మార్కాపురం జిల్లాపైనా మాట్లాడారు. పూర్తిచేస్తామనే చెప్పారు.ఆచరణ ఎపుడని ప్రజలు అడుగుతున్నారు. సిఎం చంద్రబాబు రాష్ట్రం చీలాక ప్రభుత్వం ఏర్పాటు చేశారు. అప్పట్లో దొనకొండ పారిశ్రామిక వాడను ప్రకటించారు. పదేళ్లు గడిచినా అక్కడ ఒక్క పరిశ్రమంటే ఒక్కటీ కూడా రాలేదు. అప్పట్లో ఐదేళ్లు ఇవిగో ఫ్యాక్టరీలు. అవిగో పరిశ్రమలు అంటూ మాటలతోనే కాలం గడిపారు. గత ప్రభుత్వం దాని ఊసే ఎత్తలేదు. ఇటీవల విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇక్కడ సోలార్ విద్యుత్‌ప్లాంటును పెడుతున్నట్లు వెల్లడించారు. దొనకొండ వద్ద భూములను సేకరించినా నిరుపయోగంగానే పెట్టారు. రైతులు తీవ్రంగా ఆందోళన చేస్తున్నప్పటికీ రెండు పంటలు పండే కోడు వ్యవసాయ భూములను మాత్రం కార్పోరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారు. కనిగిరి నిమ్జ్‌లోనూ ఏమీ లేవు. ఇటీవల మంత్రి నారాలోకేష్ రిలయన్స్ బయో ఇంధనం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఇంత వరకూ పనులు మొదలు కాలేదు. ఎప్పుడు మొదలు పెడతారో స్పష్టత లేదు. రిలయన్స్ కంపెనీకి ఇక్కడ భూములు కేటాయించారు. ఇక ఉమ్మడి ప్రకాశంలో తాగునీటి ప్రాజెక్టులకు నిధుల్లేవు. వాటిపై ఇప్పటికీ స్పష్టత లేదు.మంత్రి స్వామి నియోజకవర్గంలోనే సంఘమేశ్వరప్రాజెక్టు నిలిచి పోయింది. గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు మందకొడిగా నడుస్తున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు కొరత వెంటాడుతోంది.ఎమ్మెల్యేలు పలు అభివృద్ధి పనులకు నిధులు కోరుతూ విన్నపాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. వారి మొర ఆలకిస్తారా?లేదా? చూడాలి. ఏదేమైనా సిఎం చంద్రబాబు జిల్లా పర్యటన అనేక కోణాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

ఇంటర్మీడియట్ కళాశాలలపై సమీక్షా సమావేశం

ప్రజాశక్తి -ఒంగోలుసిటీ : 2025-26 విద్యాసంవత్సరానికి ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి ఫలితాలపై కేంద్రీకరించాలని ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ కె.పద్మ తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కొండపల్లి ఆంజనేయులు అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు.

యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఆదాం, శామ్యూల్

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - అద్దంకి

స్థానిక సిఐటియు కార్యాలయం సుందరయ్య భవనంలో జరిగిన మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యకర్తల సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) నూతన కమిటీ శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులు పెనుబాకు ఆదాం, ప్రధాన కార్యదర్శి ఉసురుపాటి శామ్యూల్, ఆఫీస్ బేరర్ సభ్యులు, ఉపాధ్యక్షులు గాలి భీష్మ, సహాయ కార్యదర్శి జ్యోతి రాఘవయ్య, కోశాధికారి జ్యోతి వెంకట్రావు మరో 12 మందితో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల పరిశీలకులుగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందర్, తంగిరాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజుందర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై ఐక్యంగా పోరాడితే కచ్చితంగా విజయం సాధిస్తారని అన్నారు. అందుకు ఉదాహరణగా ఈ మధ్య కాలంలో జరిగిన సమ్మె, పోరాటమే తెలియజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ విభాగం, డైలీ వేజ్ కార్మికులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న హెూమియో వైద్యులు

కేన్సర్ పట్ల అవగాహన ఉండాలి

ప్రజాశక్తి - పర్చూరు

ఊపిరితిత్తుల కేన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మండలంలోని ఉప్పుటూరు హెూమియో వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రపంచ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. మనదేశంలో అత్యంత సాధారణ క్యాన్సర్లలో ఊపిరితిత్తుల క్యాన్సర్ 4వ స్థానంలో ఉందని తెలిపారు. ప్రతి ఏటా 72వేల కేసులు నమోదు అవుతున్నాయని అన్నారు. క్యాన్సర్ వల్ల సంభవించే మరణాల్లో 8శాతం మరణాలు కేవలం ఊపిరితిత్తుల క్యాన్సర్ వల్లే జరుగు తున్నాయని చెప్పారు. అలాంటి ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను నివారించే మార్గాలు మన చేతుల్లోనే ఉన్నాయని చెప్పారు. సిగరెట్లు, చుట్టలు, బీడీలు తాగటమే కాదని, వాటి నుండి వెలువడే పొగ పక్కవాళ్లు పీల్చడం కూడా అత్యంత ప్రమాదకరమని తెలిపారు.

ఫ్యాప్టో ధర్నా జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద శనివారం జరిగే ధర్నాలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఫ్యాప్టో రాష్ట్ర కోశాధికారి చింతల సుబ్బారావు శుక్రవారం కోరారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావడం లేదని పేర్కొన్నారు.

ఉపకరణాల నిర్ధారణ శిబిరం

ప్రజాశక్తి - వేటపాలెం

ఈనెల 4న చీరాలలోని ఎఆర్ఎం హైస్కూల్‌లో సమగ్ర శిక్ష, కృత్రిమ అవయవాల తయారీ కేంద్రం సంయుక్తంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాల నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థులు అనగా 0 నుండి 18ఏళ్లలోపు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓలు జెవి సుబ్బయ్య, ఐ పురుషోత్తం శుక్రవారం తెలిపారు.

హయర్ బస్సు డ్రైవర్లపై కక్ష సాధింపు మానుకోవాలి

- చీరాలలో హయర్ బస్సు డ్రైవర్ల మెరుపు సమ్మె
- సమ్మెతో నిలిచినపోయిన 40 హయ్యర్ బస్సులు
- బస్సుకు ముగ్గురి పేర్లు ఇవ్వాలని కోరిక డిపిటిఓ
- సమ్మెను విరమించిన హైయర్ బస్సు డ్రైవర్లు

ప్రజాశక్తి - చీరాల

స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ హయ్యర్ బస్సు డ్రైవర్ల పట్ల మొండి వైఖరి అవలంబిస్తుందని, డ్రైవర్లపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు అన్నారు. ఆన్‌కాల్ రిక్రూట్మెంట్‌లో హయ్యర్ బస్సు డ్రైవర్లకు ప్రాధాన్యత ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ స్థానిక బస్టాండ్ ఆవరణంలో హయ్యర్ బస్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో శుక్రవారం మెరుపు సమ్మె చేశారు. కార్మికుల పోరాటానికి సిపిఎం కార్యదర్శి ఎన్ బాబురావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ డిపోలో 40 హయ్యర్ బస్సులు నడుస్తున్నాయని అన్నారు. వాటిని నమ్ముకొని 90 మంది డ్రైవర్లు గత 15 ఏళ్లుగా విధుల్లో ఉన్నారని తెలిపారు. ఇటీవల ఆర్టీసీ చేపట్టిన ఆన్‌కాల్ డ్రైవర్ రిక్రూట్మెంట్‌లో హయ్యర్ బస్సు డ్రైవర్ల దరఖాస్తులు పరిగణలోకి తీసుకోకుండా కొత్త వ్యక్తులను ఎంపిక చేయడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. బాపట్ల, రేపల్లె, ఒంగోలు, గుంటూరు డిపోల్లో హయ్యర్ బస్సుల డ్రైవర్లకు ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంటే చీరాలలో మాత్రం కుట్ర పూరితంగా వాళ్లను పక్కన పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హయ్యర్ బస్సుల యజమానులు, డిపో అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ డ్రైవర్ల ఉపాధిని ప్రమాదంలోకి నెట్టేస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం డ్రైవర్ల రిటైర్మెంట్లు ఎక్కువగా ఉండటంతో హయ్యర్ డ్రైవర్లకు అవకాశాలు రావచ్చనే ఆశ ఉందన్నారు. కానీ డిపో మేనేజర్ వైఖరి కారణంగా తీవ్ర నిరుత్సాహానికి లోనవుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు. ఈ సమ్మె ప్రభావంతో బస్టాండ్‌లోని హయ్యర్ బస్సులన్నీ నిలిచిపోయాయి. ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఆటోలు, ప్రయివేట్ వాహనాలను ప్రయాణికులు ఆశ్రయించారు. డ్రైవర్ల మెరుపు సమ్మెతో ఆర్టీసీ డీపీటిఓ సామ్రాజ్యం చీరాల బస్టాండుకు వచ్చి యూనియన్ నాయకులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్సుకు ముగ్గురు చొప్పున ఆన్‌కాల్ రిక్రూట్మెంట్‌లో హైయర్ బస్సు డ్రైవర్లను తీసుకుంటామని హామీ ఇవ్వడంతో డ్రైవర్లు ఆనందం వ్యక్తం చేస్తూ సమ్మె విరమించారు. కార్యక్రమంలో హైర్‌బస్సు యూనియన్ అధ్యక్షులు వై నాగిరెడ్డి, కార్యదర్శి మాణిక్యరావు, ఎం శివయ్య, వలి, రమేష్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న హైయర్ బస్సు డ్రైవర్లు

వెల్లటూరు ఛానల్ అక్విడెక్టు ప్రారంభం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు ఛానల్‌కు బిఎం డ్రైన్‌పై రూ.10.75 కోట్లతో నూతనంగా నిర్మించిన అక్విడెక్టును రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు, కలెక్టర్ జె వెంకట మురళి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ వందేళ్ల క్రితం నిర్మించిన ఈ అక్విడెక్టు స్థానంలో తమ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నూతన అక్విడెక్ట్ నిర్మించినట్లు తెలిపారు. రైతుల అవసరాలు, ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని అక్విడెక్టు తోపాటు బిఎం డ్రైన్‌పై వంతెన నిర్మాణం, వెల్లటూరు చానల్‌పై కాలి నడక వంతెన సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. శాసన సభ్యులు నక్క ఆనందబాబు చొరవతో అక్విడెక్టు నిర్మించినట్లు తెలిపాఆరు. రైతులకు 10రోజులు సాగునీరు ఆలస్యమైనప్పటికీ శాశ్వత కట్టడం పూర్తిచేసి సాగునీరు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రభుత్వం రైతులకు అన్యాయం జరగకూడదనే దృక్పథంతో సిఎం చంద్రబాబు పనిచేస్తున్నారని అన్నారు. దీనిలో భాగంగానే అన్నదాత సుఖీభవ కింద రైతులకు సొమ్ము శనివారం జమ చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో రైతుల ప్రయోజనమే ముఖ్యమని భావించి గతేడాది నవంబర్లో కూలిపోయిన అక్విడెక్టు స్థానంలో నూతన అక్విడెక్టు నిర్మించేందుకు మంత్రి అనగానే సహకారంతో సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నీటి విడుదల కొద్ది రోజులు జాప్యమైనప్పటికీ అధికారులు, కాంట్రాక్టర్ నిరంతరం పనిచేసి పూర్తి చేసినట్లు తెలిపారు. దీనివల్ల భట్టిప్రోలు, వేమూరు, నగరం, చెరుకుపల్లి మండలాల్లో 30వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ వెంకట మురళి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అక్విడెక్టు నిర్మాణంతో రైతులు ఖరీఫ్ సీజనులకు శ్రీకారం చుట్టాలని కోరారు. కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాన్ని మురళీధర్, రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, వేమురు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణకుమారి, నీటి సంఘం అధ్యక్షులు వై కరుణ శ్రీనివాసరావు, అనగాని శివప్రసాద్, ఎఇ సువత్సల పాల్గొన్నారు.

ఆక్విడెక్టు ప్రారంభిస్తున్న మంత్రి సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఆనందబాబు

ప్రమాణ స్వీకారం చేస్తున్న నాయకులు

రోటరీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - పంగులూరు

రోటరీ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం స్థానిక నెహ్రూ విగ్రహం సమీపంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు, రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ బత్తుల వీరనారాయణ, కార్యదర్శి, రిటైర్డ్ సైంటిస్ట్ రాయిని రామారావు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మాజీ శాసన సభ్యులు డాక్టర్ బాచిన చెంచు గరటయ్య మాట్లాడుతూ రోటరీ క్లబ్‌లో యువకుల ప్రాతినిధ్యం పెరగాలని అన్నారు. రోటరీ అంటే సేవా సంస్థని, దీనిని క్రింది స్థాయి ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. క్రింది స్థాయి ప్రజల్లో సేవా స్ఫూర్తి నింపి, సామాజిక సేవ పట్ల అవగాహన పెంచాలని కోరారు. ప్రజల జీవనశైలి మార్చు కోవాలని, వ్యాయామం చేయాలని కోరారు. పంగులూరులో ప్రభుత్వం ఖో ఖో స్టేడియం, షటిల్ కోర్ట్, వాకింగ్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో రోటరీ క్లబ్ ప్రాధాన్యతగా తీసుకొని పనిచేయాలని అన్నారు. అధ్యక్షునిగా ప్రమాణం చేసిన డాక్టర్ బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ ఇప్పటివరకు కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, రాబోయే కాలంలో గుండె, ఎముకలు, క్యాన్సర్, వంటి వ్యాధులకు కూడా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలికి తీసేందుకు పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి, వాటిని పెంచి పోషించే బాధ్యత రోటరీ క్లబ్ తీసుకునే విధంగా కృషి చేస్తామన్నారు. వ్యవసాయంలో మెలుకువలు తెలుసుకునే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. గ్రామంలో పంచాయితీ స్థలం ఇస్తే రోటరీ నిధులతో బస్టాండ్ నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. రోటరీ గంగను ఆటో ద్వారా డోర్ డెలివరీ చేస్తే ప్రజలకు సౌకర్యం అవుతుందని అన్నారు. పిండ ప్రధాన షెడ్డు నిర్మించామని, స్నానాల ఘట్టం నిర్మాణం జరుగుతుందని అన్నారు. రిటైర్డ్ సైంటిస్ట్ రాయిని రామారావు మాట్లాడుతూ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తున్నామని అన్నారు. అంతకు ముందు రోటరీ క్లబ్ వ్యవస్థాపకులు పౌలు హరీష్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులతో పాటు వైస్ ప్రెసిడెంట్ చిలుకూరు ప్రసాద్ నాయుడు, ట్రెజరర్ షేక్ ఖాలేషా వలి, ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీగా గుర్రం ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీ రావూరి రంగారావు, మెడికల్ క్యాంపు రీజినల్ చైర్మన్ చిలుకూరి వీర రాఘవయ్య, ఆంధ్ర క్లాసిఫికేషన్ రీజనల్ చైర్మన్ గరిమిడి జగన్మోహనరావు, ఇతర బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రమాణం చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఇన్సులేషన్ ఆఫీసర్ అనే రత్న ప్రభాకరరావు, అసిస్టెంట్ గవర్నర్ నాగభైరు శ్రీనివాసరావు, కె సింగారావు, చిలుకూరు శ్రీరామ మూర్తి, మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్ పాల్గొన్నారు.

7న విద్యుత్ కార్మికుల ఛలో విజయవాడ

ప్రజాశక్తి - బాపట్ల

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కరిం చాలని కోరుతూ ఈనెల 7న చలో విజయవాడ నిర్వహి స్తున్నట్లు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూని యన్ జిల్లా కార్యదర్శి ఎంసిహెచ్ వీరాంజనేయులు తెలిపారు. స్థానిక ప్రజా సంఘాల జిల్లా కార్యాలయంలో జరిగిన యూనియన్ (హెచ్ 176) సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ కార్మికులు రెండు దశాబ్దాలుగా సంస్థను నమ్ముకుని పనిచేస్తున్నారని అన్నారు. ట్రాన్స్‌కో, జెన్‌కో డిస్కంలలో షిఫ్ట్ ఆప్టర్లు, వాచ్ మెన్, కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్లు కలెక్టరు, మీటర్ రీడర్స్, గ్యాంగ్ మెన్ రకరకాల బాధ్యతలు నిర్వహిస్తు న్నారని తెలిపారు. వీరికి పెరిగిన ధరలకు అనుగుణం గా కనీస వేతనాలు ఇవ్వటం లేదన్నారు. విధి నిర్వహ ణలో ప్రాణాలకు రక్షణ లేదన్నారు. కనీసం పనిలో ప్రమాదం బారిన పడితే పూర్తిగా కోలుకునే వరకు వైద్య సదుపాయం, ఆర్థికంగా విద్యుత్ శాఖ ఆదుకోవడం లేదన్నారు. అనేకమంది పిట్టల్లా రాలిపోతున్నా ప్రభుత్వం, సంస్థ ఆదుకోవడం లేదన్నారు. ఒకే పని చేస్తున్న కార్మికులకు రకరకాల వేతనాలు ఇస్తున్నారని, తెలంగాణలో వలె కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో చేర్చుకొని అక్కడ ఇస్తున్న పద్ధతుల్లో కనీస వేతనం రూ.46వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిఎం ఇచ్చిన హామీ ప్రకారం విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. బిల్ కలెక్షన్ ఏజెంట్లు, ఎన్‌పిఎం కార్మికులకు, విద్యుత్ స్టోర్ హమాలీలకు పీస్ రెట్లు రద్దుచేసి కనీస వేతనాలు అమలు చేయాలని అన్నారు. మీటర్ రీడర్స్ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ సాధన కోసం ఈనెల 7న విజయవాడలో విద్యుత్ సౌదా వద్ద జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున జిల్లాలో కార్మికులు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సందర్భంగా 7న చలో విజయవాడ గోడ ప్రతులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్, ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకులు ఎన్ శ్రీనివాసరావు, పి సాంబశివరావు, సురేష్ పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యుత్ కార్మికులు

ప్రజాశక్తి
శనివారం 2 ఆగస్టు 2025

'అన్నదాత సుఖీభవ'కు రెడీ

- జిల్లాలో 2.68 లక్షల రైతులకు లబ్ధి
- రైతుల ఖాతాలకు జమ కానునున్న రూ.182 కోట్లు
- నేడు దర్శిలో ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

'అన్నదాత సుఖీభవ' పథకం అమలుకు సర్వం సిద్ధమైంది. ఈ పథకాన్ని దర్శి మండలం తూర్పు వీరాయపాలెంలో రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 2,68,165 మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. జిల్లాలోని 8 నియోజకవర్గాల పరిధిలోని రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో రూ.182.74 కోట్ల రూపాయలు జమ కానున్నాయి.

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయంగా రూ.20,000 వంతున అందించనుంది. ఈ పెట్టుబడి సాయం జిల్లాలో వివిధ పంటలు సాగు చేసే రైతులకు ఉపయోగపడనుంది. మొదటి విడతలో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.5000, కేంద్ర ప్రభుత్వం అందించే సాయం రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7000 రైతుల ఖాతాలలో జమ చేయనుంది. జిల్లాలో దర్శి నియోజకవర్గంలో అత్యధికంగా 42,871 మంది రైతులు రూ. 29.07 కోట్లు లబ్ధి చేకూరనుంది. ఒంగోలు నియోజకవర్గంలో అత్యల్పంగా 9,260 మంది రైతులు రూ. 4.63 కోట్ల రూపాయల లబ్ధి పొందనున్నారు.

నియోజకవర్గం	రైతుల పంక్య	ఆర్థికసాయం(రూ.కోట్లల్లో)
దర్శి	42,871	29.07
గిద్దలూరు	37,649	25.86
కనిగిరి	42,302	28.74
కొండపి	36,808	25.00
ఒంగోలు	9,260	4.63
సంతనూతలపాడు	27,036	13.52
యర్రగొండపాలెం	39,274	19.64

సిఎం పర్యటన వివరాలు

ప్రజాశక్తి-దర్శి

సిఎం చంద్రబాబునాయుడు ఉదయం 10 గంటలకు తాడేపల్లి మండలం ఉండవల్లి హెలిప్యాడ్ నుంచి బయలు దేరతారు. 10:35 గంటలకు దర్శిలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10 :35 గంటల నుంచి 10:45 గంటల వరకు అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చిస్తారు. 10:45 గంటలకు హెలిప్యాడ్ వద్ద నుంచి రోడ్డు మార్గం ద్వారా దర్శికి చేరుకుంటారు. 10:50 గంటలకు తూర్పు వీరాయపాలెం చేరుకుంటారు. 11 గంటల నుంచి 1:15 గంటల వరకూ పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:15 గంటల నుంచి 1:45 గంటల వరకూ ప్రజలతో మాట్లాడతారు. మధ్యాహ్నం 1:50 గంటల నుంచి 2:50 గంటల వరకు ప్రజా ప్రతినిధులు, అధికారులతో చర్చిస్తారు. మధ్యాహ్నం 2:55 గంటలకు దర్శిలోని హెలిప్యాడ్‌కు వద్ద చేరుకుంటారు. 3:00 గంటలకు దర్శి హెలిప్యాడ్ నుంచి బయలుదేరుతారు.

మాట్లాడుతున్న డాక్టర్ రంగకుమార్ యాదవ్

క్షయ వ్యాధి రహిత సమాజమే లక్ష్యం
డాక్టర్ బి.శ్రీవాణి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

క్షయ వ్యాధి రహిత సమాజమే లక్ష్యమని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ బి.శ్రీవాణి తెలిపారు. టివి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కోట వీధిలోని మసీదులో శుక్రవారం క్షయ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాపాకాలనీ, అర్బన్ ప్రైమరీ హెల్త్ క్లినిక్ వైద్యాధికారి డాక్టర్ జి.రంగకుమార్ యాదవ్ మాట్లాడుతూ రెండు వారాల కన్నా ఎక్కువ జ్వరం, దగ్గు, ఛాతిలో నొప్పి, బరువు తగ్గటం, ఆకలి లేకపోవటం, అలసట, వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య సలహా తీసుకోవాలన్నారు. మద్యం, ధూమ పానం చేసే వ్యక్తులు, మధుమేహం ఉన్నవారు, పోషకాహార లోపం ఉన్న వారిలో క్షయ వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు కేంద్రం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి నిక్షమ్ పోషణ యోజన పథకం ద్వారా చికిత్స కాలంలో నెలకు రూ.1000 వంతున వారి బ్యాంక్ ఖాతాలో జమ అవుతుందన్నారు. కార్యక్రమంలో పిపిఎం కోటేశ్వరరావు, టిబి సూపర్‌వైజర్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

గురువు చేతిలో 'మొబైల్'

- అప్‌లోడ్‌లతో ఉపాధ్యాయుల ఇక్కట్లు
- ఆత్మ గౌరవం కోసం ఆందోళన
- నేడు కలెక్టరేట్ వద్ద ధర్నా

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

శతాబ్దాల నుంచి 'గురువు' అనే పదం గౌరవానికి పర్యాయంగా నిలుస్తూ వచ్చింది. ఇప్పుడు గురువులు మొబైల్ చేత బట్టి డిజిటల్ ప్రొవైడర్‌గా మారారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల టీచర్ చేతిలో పుస్తకం ఉండేంది. ఇప్పుడు మొబైల్ ఫోన్ యాప్‌లు, నోటిఫికేషన్లు, స్క్రీన్‌షాట్ డెడ్‌లైన్లతో నిండి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో బోధన శైలిలో సంభవించిన ఈ మార్పు, ఉపాధ్యాయ వత్తిలో గౌరవాన్ని నిర్వాకం దిశగా నెట్టేస్తోందని ఉపాధ్యాయులు వాపోతున్నారు. విద్యకు బదులుగా ఫొటోల అప్లోడ్ అవసరమా? అనే ప్రశ్నలతో నేడు ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నారు.

అప్లోడ్‌లతో హోరెత్తే పని:

పస్తుతం జిల్లాలో సుమారు 2,790 ప్రభుత్వ పాఠశాలు ఉన్నాయి. వాటిలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దైనందిన పరిస్థితి ఇలా ఉంది. ఉదయం 9:20 గంటల లోపు హాజరు యాప్‌లో నమోదు చేయాలి. మధ్యాహ్నం 12:00 లోపు లైవ్ ఫొటో లేదా వీడియో అప్లోడ్ చేయాలి. మధ్యాహ్నం 2:00 గంటలకు మొక్కల నమోదు.సాయంత్రం 5:00 లోపు మరో యాప్‌లో సమాచారం ఎక్కించాలి. లీప్,ఎఫ్ఎల్ఎన్, టిఎంఎఫ్, ఐఎంఎంఎస్,

మై స్కూల్,నాడ్,లేంగ్వేజ్ మేపింగ్, యాప్స్ లో సమాచారం ఎప్పటికప్పుడు నమోదు చేయాలి. డేటా క్యాప్చర్' ప్రాధాన్యం పాఠశాలల్లో విద్యార్థుల నడక, ప్రశ్నలు, చర్చలు లైవ్ ఫొటో పర్మిషన్ తర్వాతే జరగాల్సిన పరిస్థితి. ఫొటో లేదా వీడియో లేకపోతే ఉపా ధ్యాయులు పని చేయలేదని భావించి ఒత్తిడి పెడుతున్నారు. ఈ పరిస్థితులు బోధన నాణ్యతను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఫ్యాప్టో డిమాండ్లు... వాస్తవ సమస్యలపై ఉద్యమం....

ఈ ధర్నా వెనుక ఉన్న అసలు డిమాండ్లు కేవలం వేతనాలు, ప్రమోషన్లు మాత్రమే కాదు. ఒతరాయంగా మారిన యాప్ ఆధారిత విధానాలపై వ్యతిరేకతతో పాటు, ఉపాధ్యాయ వత్తి గౌరవాన్ని తిరిగి పొందేందుకు చేస్తున్న ప్రయత్నమే ఉంది. పస్తుతం అకడమిక్ ఎమర్జెన్సీ నడుస్తుంది. ఉపాధ్యాయులకు స్వేచ్ఛ లేదు. బోధనకు అంతరాయం కలిగించే యాప్‌లు పనిని పరిమితం చేయాలి. కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులకు 45 రోజులుగా జీతాలు లేవు, వెంటనే జీతాలు చెల్లించాలి.డీ.ఎ,పిఆర్ సి పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి.సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి.తెలుగు మాధ్యమాన్ని కొనసాగించాలి. మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం చూపాలి. జిల్లా లో ఖాళీగా ఉన్న 600 పోస్టులు భర్తీ చేయాలి. జిల్లాలో సగం మండలాలకు ఎంఇఒలు లేరు, ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉపాధ్యాయులలో కామన్ సీనియారిటీ ని పరిగణలోకి తీసుకోని భర్తీ చేయాలి.

విద్యా హక్కు చట్టాన్ని గౌరవించండి

వీరాంజనేయులు , యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

విద్యా హక్కు చట్ట ప్రకారం ఉపాధ్యాయులు బోధనేతర పనులలో జనగణన, జాబితా తయారీకే పరిమితం చేయాలి. ప్రస్తుతం పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పద్ధతుల్లో ఉపాధ్యాయులు డిజిటల్ ప్రొవైడర్‌గా మార్చారు. ఉపాధ్యాయ సంఘాల తో చర్చించకుండా రాష్ట్ర స్థాయి అధికారుల సూచనలను పరిగణలోకి తీసుకుని విద్యాశాఖా మంత్రి లోకేష్ విద్యా వ్యవస్థను గాడి తప్పిస్తున్నారు. యువగళం పర్యటనలో ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన మంత్రి ఆచరణలో సంఘాలకు అప్పాయింట్మెంట్ ఇవ్వని పరిస్థితి ఉంది. వై.పాలెం, గిద్దలూరు, మార్కాపురం, దర్శి తదితర నియోజకవర్గాల్లోని పాఠశాలల్లో ఆరుగురు పని చేయవలసిన చోట ఇద్దరే చేయాల్సి వస్తుంది.దీనివల్ల ఉపాధ్యాయులు ఒత్తిడి కి గురవడం, పేద విద్యార్థులు బడికి దూరమయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.

తల్లిపాలతో బిడ్డకు ఆరోగ్యం

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్

వారం రోజుల పాటు జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలో తల్లి పాల వారోత్సవాలను నిర్వహించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కమలశ్రీ తెలిపారు. ఆగస్టు 1 నుంచి ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించే ఈ వారోత్స వాలు 1992 నుంచి ప్రారంభమయ్యాయన్నారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణమైన సంతు లిత ఆహారాన్ని అందిస్తాయన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో బాలింతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాన్పు తర్వాత మొదటి రెండు, మూడు

రోజుల్లో వచ్చే ముర్రు పాలు చాలా ముఖ్యమైనవని తెలిపారు. భావి ఆరోగ్యానికి తొలి బీజం వేసేవి తల్లిపాలు అని తెలిపారు. ఈ పాలలో ఉండే ఇమ్యూనోగ్లోబులిన్లు బిడ్డ రోగ నిరోధకశక్తి పెంపొందిస్తాయన్నారు. తల్లిపాలు శిశువు పేగులను శుభ్రం చేసి, సుఖ మల విసర్జనకు తోడ్పడతాయన్నారు. కంగారూ మదర్ కేర్ సెంటర్ తల్లి, బిడ్డ ఆరోగ్య సంరక్షణ కోసం, తక్కువ బరువుతో పుట్టిన పిల్లలు, నెలలు నిండకుండానే జన్మించిన చిన్నారుల ఆరోగ్య సంరక్షణ, తల్లి స్పర్శతో మరింత ఎదుగుదల, పుట్టినప్పటి నుంచే తల్లితో అనుబందాన్ని పెంచే వినూత్న మైన విధానంపై కలెక్టర్ తమీమ్ అన్సారియా దష్టి సారించారన్నారు. ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కనిగిరిలో కంగారు మదర్ కేర్' సెంటర్ల ఏర్పాటు చేయించారన్నారు. పుట్టిన బిడ్డకు తల్లి ఆరు నెలల వరకు రోజూ 8 నుంచి 10 సార్లు పాలు ఇవ్వాలన్నారు.

బాధితులకు సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి - బాపట్ల

ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు శాసన సభ్యులు వేగేసే నరేంద్ర వర్మ తమ వంతు ఆర్థిక సహాయం శుక్రవారం అందించారు. పిట్టలవానిపాలెం మండలం పిట్టువారిపాలెంలో జరిగిన అగ్నిప్రమాద బాధితులు బాలా కోటిరెడ్డి, ఏత్ర శివనాగిరెడ్డికి వేగేశన ఫౌండేషన్ తరపున ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వపరంగా అగ్ని ప్రమాద బాధితులకు అందాల్సిన పరిహారాన్ని అందించే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు అప్జల్, శివాజీరెడ్డి, పిట్టు సాయి బాబురెడ్డి పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎన్‌సిసి అధికారులు

ఎన్‌సిసి 'ఏ' సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పందిళ్లపల్లి జెడ్‌పి హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు గత రెండేళ్లలో ఎన్‌సిసి శిక్షణ పూర్తి చేసుకొని 'ఏ' సర్టిఫికెట్లు పొందారు. హెచ్‌ఎం తలమల దీప్తి, ఎన్‌సిసి అధికారి తోట వెంకటేశ్వర్లు సర్టిఫికెట్స్ శుక్రవారం అందజేశారు. 2025 మార్చిలో 10వ తరగతి పూర్తి చేసుకొని పాఠశాల నుండి బయటకు వెళ్లిన 17మంది విద్యార్థులు త్రిబుల్ ఐటీ సీట్లు సంపాదించగా వారిలో 15మంది ఎన్‌సిసి విద్యార్థులు ఉండటం విశేషం అన్నారు. వారిలో ఎన్‌సిసి కోటాలో ముగ్గురు సీట్లు సాధించడం అరుదైన రికార్డని తెలిపారు.

మాట్లాడుతున్న అసిస్ట్ సంస్థ అధినేత జాస్తి రంగారావు

సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి - వేటపాలెం

విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకొని బాధ్యతతో మెలగాలని అసిస్ట్ సేవా సంస్థ అధినేత జాస్తి రంగారావు అన్నారు. స్థానిక బిబిహెచ్ జూనియర్ కళాశాల్లో ఫ్రెషర్స్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బిబిహెచ్ విద్యా సంస్థల అధ్యక్షులు బండ్ల అంకయ్యశెట్టి మాట్లాడుతూ జాస్తి రంగారావు తమ కళాశల్లో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా రంగారావును ఘనంగా సత్కరించారు. కరస్పాండెంట్ చల్ల వాసుదేవరావు, వైస్ ప్రెసిడెంట్ కోడూరు ఏకాంబరేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ బండ్ల రవి, ప్రిన్సిపల్ పి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

నేడు అన్నదాత సుఖీభవ నగదు జమ

ప్రజాశక్తి - పర్చూరు

అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుల ఖాతాలో నగదు శనివారం జమ చేయనున్నట్లు ఎఒ భాస్కరరావు శుక్రవారం తెలిపారు. అన్నదాత సుఖీభవ మొదటి విడత, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మనిధి 20వ విడత సొమ్ము రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు. స్థానిక మార్కెట్ కమిటీ యార్డులో కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి : సిపిఎం

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - పంగులూరు

స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవటానికి ప్రభుత్వాలు పూనుకున్నాయని, ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని, స్మార్ట్ మీటర్లను బిగించకుండా అడ్డుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య కోరారు. స్థానిక బస్టాండ్ సెంటర్లో స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదానీ కంపెనీ రాష్ట్రంలోని 2కోట్ల మందికి పాత మీటర్లు తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లను బిగిస్తుందని అన్నారు. విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలో భాగమని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఈనెల 5న విద్యుత్తు సబ్ స్టేషన్ ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా జరుగుతుందని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు రాయిని వినోద్ బాబు, తలపనేని సుబ్బారావు, పి ఆదుం సాహెబ్, తానికొండ సుధాకర్, పి ఏలియా పాల్గొన్నారు.

బాపట్ల : స్మార్ట్ మీటర్లను అడ్డుకోకపోతే నిరుపేదలపై విద్యుత్ ఛార్జీల పెనుభారం తప్పదని సిపిఎం జిల్లా నాయకులు పి కొండయ్య అన్నారు. మండలంలోని వెదుళ్ళపల్లి మార్కెట్ ప్రాంతంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భోగిరెడ్డి, జెవివి నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి, సాయిబురెడ్డి పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

కొల్లూరు : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని కిష్కిందపాలెంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ పంపిణీ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమోహన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట రామయ్య మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆదాయం కోసం స్మార్ట్ మీటర్లను బిగిస్తూ విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపుతుందని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు పంతగాని నాగమల్లేశ్వరరావు, బిఎల్‌కె ప్రసాద్ రామస్వామి, మండవ నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బోనిగల సుబ్బారావు పాల్గొన్నారు.

రేపల్లె : పెంచుతున్న విద్యుత్ చార్జీలు తగ్గించాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. పట్టణంలోని సిఐటీయు కార్యాలయం కొరటాల సత్యనారాయణ మీటింగ్ హాలులో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు ఎం శోభరాణి, సిపిఎం పట్టణ కార్యదర్శి సీహెచ్ మణిలాల్ మాట్లాడారు. స్మార్ట్ మీటర్లు బిగించవద్దని, ట్రూ అఫ్ చార్జీలు రద్దు చేయాలని, రోజు వారి పెరుగుతున్నా విద్యుత్ ఛార్జీలు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం, సిపిఐ ఎంఎల్, డివైఎఫ్ఐ, ఎపిటియు న్యూ, సిఐటియు, చేనేత కార్మిక సంఘం, వృత్తిదారుల సంఘం, ఆదర్శ వేదిక, మహిళా సంఘం ప్రతినిధులు వై కిషోర్, కెవి లక్ష్మణరావు, ఎం వెంకట్రావు, సీతారామయ్య, వి ధనమ్మ, కె నాంచారమ్మ, వై నవీన్, బి అగస్టిన్, కె ఆశీర్వాదం, కె రమేష్, సుబ్బారావు, పీటర్ పాల్ పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న కొల్లూరు సిపిఎం నాయకులు

మాట్లాడుతున్న సిపిఎం కార్యదర్శి మణిలాల్

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు

పింఛన్లు అందజేస్తున్న మంత్రి సత్యప్రసాద్

ప్రజాశక్తి - రేపల్లె

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సుపరిపాలనకు తొలి అడుగు పడిందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు. మండలంలోని పెనుమూడిలోని 22వ వార్డులో నూతనంగా మంజూరైన పింఛన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత ప్రజాసేవలో అనే కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 4322 నూతన పింఛన్లు మంజూరు చేసినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో భర్త చనిపోయిన వారికి వెంటనే పింఛన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంకట మురళి, ఆర్డిఓ రామలక్ష్మి, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ మురళీధరరావు, మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, ధర్మ తేజ, మీడియా కోఆర్డినేటర్ వేమూరి అజయ్ బాబు పాల్గొన్నారు.

చీరాల : ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు కొండయ్య అన్నారు. పెన్షన్ పంపిణీలో తనయుడు గౌరీ అమర్నాద్‌తో కలసి శుక్రవారం పాల్గొన్నారు. పట్టణంలోని 21వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధనరావు, టిడిపి నాయకులు శిద్ది బుచ్చేశ్వరరావు పాల్గొన్నారు.



చీరాలలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

సంతమాగులూరు : రూ.200 నుండి రూ.4 వేలకు పెన్షన్ పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని ఎఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్ అన్నారు. కొప్పరంలో స్పోస్ పెన్షన్లను ఆయన ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోవూరి పున్నారావు, నాయకులు చేవూరి వాసురెడ్డి, పాల శ్రీను, సయ్యద్ సుభాని, షేక్ మస్తాన్ వలి, నెంబర్ మౌలాలి పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలో కొత్తగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్ లవన్న శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామంలో డయాలసిస్ పేషెంట్ శ్రీనివాసరావుకు రూ.10వేలు అందజేశారు. డిప్యూటీ ఎంపిడిఒ కె సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఎ మస్తాన్‌రావు, విఆర్ఒ వై శ్రీనివాసరావు, టిడిపి నాయకులు షేక్ షంషుద్దీన్, ఆకుల శ్రీనివాసరావు, టి శ్రీనివాసరావు, షేక్ బాబు, గడ్డిపాటి శ్రీనివాసరావు, రంగశెట్టి రవి, జగన్, గద్దె లక్ష్మణుడు పాల్గొన్నారు.

కర్లపాలెం : అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేయటమే ప్రభుత్వ లక్ష్యమని శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఎంవి రాజుపాలెంలో నూతనంగా మంజూరైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీఒ పి గ్లోరియా, ఇంచార్జ్ ఎంపిడిఒ శ్రీనివాసరావు, కార్యదర్శి సునీత, టిడిపి మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, జడ్పిటిసి వేణుగోపా ల్‌రెడ్డి, పిట్ల వసంతరెడ్డి, అయ్యప్ప రెడ్డి, అగ్గి రాముడు, జనసేన నాయకులు విన్నకోట సురేష్, గొట్టుపాటి శ్రీకృష్ణ, సురేందర్ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలో 96శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎంపిడిఓ జావేద్ తెలిపారు. మరో రెండు రోజుల్లో పంపిణీ పూర్తి చేస్తామని తెలిపారు. సూరవరపుపల్లిలో కొత్తగా మంజూరైన పెన్షన్లను టిడిపి నాయకుడు కోయ సతీష్, సచివాలయ సెక్రటరీ తేజ శివ ప్రసాద్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పూనూరు మాజీ సర్పంచ్ బోయపాటి సాంబశివరావు, విఆర్ఎ కిషోర్, భారతి, మోహన్ బాబు, శరత్, అశోక్, ప్రభాకర్, అజయ్, కృష్ణవేణి, యల్లమంద, పద్మావతి, దయమ్మ పాల్గొన్నారు.

వేటపాలెం : మద్యం పాలసీలో రూ.వేల కోట్ల అవినీతికి జగన్ తెరలేపారని శాసన సభ్యులు కొండయ్య ఆరోపించారు. పందిళ్ళపల్లి నెహ్రూ బొమ్మ ప్రాంతంలో పెన్షన్ లబ్ధిదారులకు ఆయన పెన్షన్లు శుక్రవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. జగన్ అండ్ కో రాష్ట్రంలో డెవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ఎం గౌరీ అమర్నాథ్, ఎంపిడిఒ ఎం రాజేష్ బాబు, వెలుగు ఎపిఎం కె అంజి బాబు, పంచాయతీ కార్యదర్శి తాటి మాల్యాద్రిరావు, టిడిపి నాయకులు ఏరాసు బసవేశ్వరరావు, పోలకం చంద్రశేఖర్, పేరిసెట్ల బాలచంద్ర మూర్తి, ఆవుల అశోక్ కుమార్, చప్పిడి వెంకట్రావు, ఉమ్మిటి శంకర్రావు, కొత్త నాగరాజు, ధోగుపర్తి బాలకృష్ణ, జనసేన నాయకులు పసుపులేటి సాయి, ఆర్‌కె నాయుడు, తేజ పాల్గొన్నారు.



కర్లపాలెంలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత

ప్రజాశక్తి - చీరాల

పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని శాసన సభ్యులు కొండయ్య అన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం ఆయన నిర్వహించారు. పట్టణంలోని నవాబు పేటలో ఆయన మాట్లాడుతూ పేదరికం లేని సమాజ నిర్మాణమే తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సంపద సృష్టించి పేదలకు పంచే విధానాన్ని ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గతంలో లాగా అబద్ధాలతో కాలం గడపడం కాదని అన్నారు. పింఛన్లు తీసుకునే లబ్ధిదారులు, ఇతర ప్రజలు అవసరమైన వేళలో తమ ప్రభుత్వానికి, సిఎం చంద్రబాబుకు బలమైన మద్దతు ఇవ్వాలని కోరారు. ఆర్థిక అసమానతలేని సమాజ స్థాపన దిశగా పి4 చేపట్టినట్లు తెలిపారు. జగన్ అండ్ కో రాష్ట్రాన్ని డెవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ పాల్గొన్నారు.

కెబికె రెడ్డిని సన్మానిస్తున్న డిపో మేనేజర్ శ్యామల

కెబికె రెడ్డికి సత్కారం

ప్రజాశక్తి - చీరాల

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిపో అధ్యక్షులు కోకీ బాల కోటేశ్వరరెడ్డి (కెబికె రెడ్డి) సేవలు ప్రశంసనీయమని డిపో మేనేజర్ శ్యామల అన్నారు. ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆమె మాట్లాడారు. ఈ సభకు ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు బి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మేనేజర్ జంజనం శ్యామల మాట్లాడుతూ కెబికె రెడ్డి సౌమ్యుడని అన్నారు. బాధ్యతగా పనిచేసేవాడని అన్నారు. గత 29ఏళ్లుగా సంస్థకు సేవ చేసాడని కొనియాడారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ఉద్యోగుల సంక్షేమం కోసం ఎస్‌డబ్ల్యూఎఫ్ (సిఐటియు) నాయకులుగా కార్మికుల మన్నన పొందాడని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌టిఐ కుమారి, సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు, తులసిరావు, జై రావు, భాస్కరరావు, రాంబాబు, రామ్మోహనరావు, సుబ్బారావు, నారపరెడ్డి, ఎన్ బాబురావు, పి కొండయ్య, వెంకటేశ్వర్లు, భాష, ఇయు నాయకులు వాసు, మజ్దూర్ యూనియన్ నాయకులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కానిస్టేబుల్స్‌గా ఎంపికైన న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రతినిత్యం దినపత్రికలు చదువుతూ విజ్ఞానాన్ని పెంచుకొని బాపట్లకు చెందిన ఐదుగురు యువకులు పోలీసు కానిస్టేబుళ్ళుగా ఎంపిక కావడం అభినందనీయమని ఫారం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయి బాబు అన్నారు. టౌన్ హాలులోని న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులైన నిరుద్యోగ యువకులు బోయిన వెంకట్రావు, షేక్ రఫీ, షేక్ రబ్బాని, ఆసోది వెంకటరెడ్డి, గోపి కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. వీరిలో బోయిన వెంకట్రావు ఉమ్మడి గుంటూరు జిల్లా 13వ స్థానంలో నిలిచారు.

విద్యార్థుల వివరాలు నమోదు

ప్రజాశక్తి - రేపల్లె

విద్యార్థులు అంది వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఎబిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రవిచంద్ర కుమార్ తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో అవినిగడ్డకు చెందిన అంజనాస్ ఫౌండేషన్ యువ నిర్మాణ్ కార్యక్రమం ఆయన శుక్రవారం ప్రారంభించారు. నమోదైన విద్యార్థులకు చదువు పూర్తయ్యేలోపు ఉద్యోగం కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ నవీన్, ఎక్యు ఏసి కోఆర్డినేటర్ నరసయ్య, అధ్యాపకులు బి కోటేశ్వరరావు, మాధవి, ఎం దాసు పాల్గొన్నారు.

ఇంకొల్లు సిఐపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - బాపట్ల

పంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటాన్ని తొలగించకపోతే అంతు చూస్తానని కారంచేడు మండలం దగ్గుబాడు పంచాయతీ సర్పంచ్ రవింద్రనాద్ ఠాగూర్‌పై చేయి చేసుకున్న ఇంకొల్లు సీఐ రమణయ్యపై చర్యలు తీసుకోవాలని ఎఎన్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, దళిత సంఘాల జెఎసి చైర్మన్ జి చార్వాక డిమాండ్ చేశారు. ఇంకొల్లు సీఐ దాడి చేయడం అమానుషమైన చర్యని బాపట్లలో దళిత సంఘాల నాయకులు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రిజర్వేషన్ ద్వారానే తాను సర్పంచి అయ్యానని చెప్పడంతో పోలీసు స్టేషన్ వద్ద సర్పంచ్‌పై చేయి చేసుకొని అసభ్య పదజాలంతో దూషించడం ఏమిటని ప్రశ్నించారు. దీనిపై ఈ నెల 4న ఎస్పీ, కలెక్టరుకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, కొచ్చర్ల వినయ్ రాజు, గుదే రాజారావు, గేరా స్వరాజ్, కూరాకుల ఇస్సాకు, దగ్గుబాడు సర్పంచి రవీంద్రనాథ్ ఠాగూర్, తుళ్లూరు యోహాను, గుడిపాటి మోజెస్, కొమ్మునాని, పద్మ చైతన్య, రవికుమార్, కాగిత జక్రయ్య, కంచర్ల చంటి, కురగంటి శ్యాము పాల్గొన్నారు.

ఎరువులు ఎప్పుడు అందిస్తారో స్పష్టత ఇవ్వాలి

కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

వ్యవసాయ సీజన్ ప్రారంభమై, వరి నార్లు వేయడానికి రైతులు సిద్ధమవుతున్నప్పటికీ ఎరువులు అందుబాటులో లేవని ఎప్పుడు రైతులుకు అందిస్తారో అధికారులు స్పష్టత ఇవ్వాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి కొండయ్య అన్నారు. వ్యవసాయంకు రైతులు సిద్ధమవుతున్న ఎరువులు అందుబాటులో లేవని, వెంటనే ఎరువులు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. కొమమురి కాలువకు నీరు వస్తున్న నార్లు పోయడానికి ఎరువులు అందుబాటులో లేవని రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఈ విషయమై ఏడి, కారంచేడు ఎఓను సంప్రదించగా త్వరలో ఎరువులు అందుబాటులోకి తెస్తామని చెప్పారని అన్నారు. ఈ సీజన్‌లో డిఎపి, కాంప్లెక్స్ యూరియా వంటి ఎరువుల అవసరం అవుతాయని అధికారులకు తెలియనిది కాదని అన్నారు. వెంటనే అవసరమైన ఎరువులు అందుబాటులోకి తేవాలని కోరారు. సొసైటీల్లో, మార్కెట్లోనూ ఎరువులు అందుబాటు లేకపోవడంతో ఎరువులు లేకుండా వ్యవసాయం ఎలా చేయాలని ఆందోళనలో రైతులు ఉన్నందున కలెక్టర్, వ్యవసాయ అధికారులు ఎరువుల సరఫరాపై దృష్టి పెట్టాలన్నారు. అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి రామారావు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య డిమాండ్ చేశారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - చీరాల

ఎఆర్‌టి, ఫర్టిలిటీ సెంటర్ నిర్వాహకులు కచ్చితంగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ ఎస్ విజయమ్మ అన్నారు. పట్టణంలోని ఎఆర్‌టి అండ్ సరోగసి లెవెల్ వన్ శంకర్ లాప్రోస్కోపీ ఇన్‌ఫర్టిలిటీ సెంటర్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. చికిత్సల నిర్వహణ, వైద్య సిబ్బంది నైపుణ్యం, అవసరమైన ఆధునిక వైద్య పరికరాల వినియోగం, సదుపాయాల ప్రాధాన్యత, రిజిస్టర్ల నిర్వహణ, ఇతర నిబంధనలు పాటించే తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ హనుమాన్, డాక్టర్ నవనీత నిబంధనలు సక్రమంగా పాటిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రం అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఎఆర్‌టి) చట్టానికి అనుగుణంగా పూర్తి స్థాయిలో నడవాలన్నదే తనిఖీ ఉద్దేశమని స్పష్టం చేశారు. చట్ట బద్ధంగా కేంద్రాలు పనిచేయాలని, లైసెన్స్, రిజిస్ట్రేషన్లు, చికిత్సల సమాచారం, రోగుల గోప్యత వంటి అంశాల్లో ఏవైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని సూచించారు. ప్రజల నమ్మకాన్ని పొందే విధంగా పూర్తిగా చట్టబద్ధంగా కేంద్రాలు నడవాలని అన్నారు. లెవల్ టు ప్రీతి ఫర్టిలిటీ సెంటర్‌ను కూడా తనిఖీ చేశారు. జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ రత్న మన్మోహన్, డిసిహెచ్ఎస్ డాక్టర్ ప్రవీణ్, గైనకాలజిస్ట్ డాక్టర్ సునీత, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఒ బి మరియమ్మ, వైద్యాధికారి డాక్టర్ బ్రహ్మం పాల్గొన్నారు.

తనిఖీలో వైద్యాధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

ప్రజాశక్తి - పర్చూరు

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు మండలంలోని ఉప్పుటూరు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. తల్లి బిడ్డకు పాలు పట్టించడం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, ముర్రుపాలపై అపోహలు సిడిపిఓ జి సుభద్ర, ఉప్పుటూరు హెూమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్, చెరుకూరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ గౌతమ్ వివరించారు. అనంతరం తల్లి పాలు పుత్తడి, పోతపాలు ఇత్తడి అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రాకుల తిరుమలేశ్వరరావు, అంగన్‌వాడి సూపర్వైజర్ బి సునంద, సిహెచ్ఒ శృతి, మహిళా పోలీసు పద్మావతి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : తల్లిపాలు బిడ్డకు శ్రేష్ఠమని, బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు, భట్టిప్రోలు సెక్టార్ సూపర్వైజర్ సంపూర్ణ తెలిపారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.

రేపల్లె : తల్లిపాలతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి లభిస్తుందని ఎంసిడిపిఓ సుచిత్ర పేర్కొన్నారు. తల్లిపాల ఆవశ్యకత వివరించే ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతం వేడుకలు చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్లు హిమబిందు, రాధిక పాల్గొన్నారు.

గుర్రపుడెక్క తొలగింపు పనులు ప్రారంభం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భట్టిప్రోలులోని అద్దేపల్లి నుండి గూడవల్లి, గంగోలు వరకు విస్తరించిన కనగాల అప్లయెంట్ మురుగు కాలువలో పేరుకు పోయిన గుర్రపు డెక్క తొలగించాలని వైసీపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు చేపట్టిన జల దీక్షకు అధికారులు దిగివచ్చారు. గొర్రెప్పుడెక్క తొలగించేందుకు మీనమేషాలు లెక్కించరాదని, అధికారులు చేయలేకపోతే తామే స్వయంగా చందాలు వసూలు చేసి గుర్రపు డెక్కన్ తొలగిస్తామని అశోక్ బాబు దీక్షలో ప్రకటించడంతో అధికార పార్టీ నాయకుల సూచనలతో సంబంధం లేకుండా మురుగు నీటి పారుదల శాఖ అధికారులు స్పందించారు. కాలువలో గుర్రపు డెక్క తొలగింపుకు శ్రీకారం చుట్టారు. నిర్లక్ష్యం వహించి మధ్యలోనే పనులు నిలిపేస్తే అదే ప్రాంతంలో మరో సారి ఆందోళన చేపట్టడమే కాక నిరాహార దీక్షకు సిద్ధపడతానని హెచ్చరించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా అధికార ప్రతినిధి సిరాజుద్దీన్, ఎంపిటిసి కౌతారపు పద్మావతి, నాయకులు కోతరపు శ్రీనివాసరావు, వేల్పూరి నాగేశ్వరరావు, చిన్నారి, పసుపులేటి శివరాం ప్రసాద్, జల్లి జోషికాంత్ పాల్గొన్నారు.

అశోక్‌బాబును అరెస్టు చేసిన పోలీసులు

ప్రజాశక్తి - రేపల్లె

రైతు సమస్యలపై రేపల్లెలో ధర్నా చేస్తున్న వైసిపి వేమురు నియోజకవర్గం ఇన్‌ఛార్జి వరికుట్టి అశోక్ బాబును పోలీసులు అరెస్టు చేశారు. గత కొద్ది రోజులుగా రైతు సమస్యలు కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, రైతులను మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు. నియోజకవర్గాల్లోని మురుగునీటి కాలువలు అభివృద్ధికి నోచుకోక గతేడాది కురిసిన వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఇరిగేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన ఆయనను పోలీసులు అరెస్ట్ చేసి రేపల్లె పోలీసు స్టేషన్‌కు తరలించారు. కొంతసేపు పోలీసులకు వైసీపీ నాయకులకు మధ్య ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. అక్రమ అరెస్టులు చేస్తుందని వైసిపి పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు ఖండించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కెవి పిచ్చయ్య

నిరుద్యోగ భృతి ఇవ్వాలి

ప్రజాశక్తి - ముండ్లమూరు

ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కెవి పిచ్చయ్య అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేసి పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఉలగల్లు డివైఎఫ్ఐ గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. డివైఎఫ్ఐ అధ్యక్షులు షేక్ జుబేర్, కార్యదర్శి షేక్ బాషా, ఉపాధ్యక్షులు దార్ల కుమార్, మధుమంచి ప్రకాష్, షేక్ రహీం, సహాయ కార్యదర్శులు టి వెంకటేశ్వర్లు, పి శ్రీను బాబు, షేక్ బాషా ఎన్నికయ్యారు.

జన్మదిన శుభాకాంక్షలు చెతుబుతున్న నరేంద్రవర్మ

ప్రకాశరావు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - బాపట్ల

మాజీ మున్సిపల్ చైర్మన్, కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ నరాలశెట్టి ప్రకాశరావు జన్మదిన వేడుకలు రాజకీయలకు అతీతంగా ఘనంగా శుక్రవారం నిర్వహించారు. పట్టణంలో నరాలశెట్టి వారిపాలెంలో జరిగిన వేడుకలకు అన్ని పార్టీలు నాయకులు హాజరయ్యారు. వేడుకల్లో శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, మాజీ శాసన సభ్యులు కోన రఘుపతి, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖరబాబు, మాజీ ఎంఎల్‌సి అన్నం సతీష్ ప్రభాకర్, జనసేన ఇన్‌ఛార్జి నామన వెంకట శివన్నారాయణ పాల్గొన్నారు.

లో ఓల్టేజితో పజల అవస్థలు

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని బూధవాడలోని ధనలక్ష్మి కాలనీలో గత నెల రోజులుగా లో వోల్టేజి సమస్యతో కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. కాలనీలోని ట్రాన్స్‌ఫార్మర్ నెల క్రితం కాలిపోయింది. అధికారులు ఎవ్వరూ పట్టించుకోలేదు. ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర వైర్లు కాలిపోయి కిందకి వేలాడుతున్నాయి. ఈ సమస్యపై కాలనీ వాసులు సంబంధిత అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకోలేదని కాలనీ వాసులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో లో వోల్టేజీతో ఫ్యాన్లు తిరగటం లేదని, టీవీలు పనిచేయడం లేదని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి లో ఓల్టేజి సమస్య పరిష్కరించాలని కోరారు.

వీధి కుక్కల బెడద

ప్రజాశక్తి - యద్దనపూడి

గ్రామంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని ప్రజలు చెబుతున్నారు. స్థానిక ఎంపీపీ (విశ్వనాథం బడి) పాఠశాల్లో 3వ తరగతి చదువుతున్న పావులూరి చైత్ర ఎడమ చేతిపై కుక్క శుక్రవారం గాయం చేసింది. విద్యార్థిని తల్లి స్థానిక పిహెచ్‌సికి తీసుకువచ్చి రేబిస్ ఇంజక్షన్ వేయించారు. ఇళ్ల నుంచి బజారుకు రావాలంటే భయమేస్తుందని గ్రామ ప్రజలు తెలిపారు. పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకొని కుక్కల బెడద నుంచి తప్పించాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో కుక్కల నిర్మూలనకు చర్యలు తీసుకునే వారని గత కొంత కాలంగా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. స్థానిక పిహెచ్‌సి డాక్టర్ శ్రీ హర్ష మాట్లాడుతూ నెలకు 15 నుంచి 20 కుక్క కాటు బాధితులు వస్తున్నారని తెలిపారు. గత నెలలో పూనూరు నుండి కుక్క గాటు కేసులు ఎక్కువ వచ్చాయని చెప్పారు. వైద్యశాల్లో కుక్క కాటు మందు అందుబాటులో ఉందని చెప్పారు. అయితే కుక్క కరిచిన వెంటనే వైద్యశాలకు తీసుకురావాలని సూచించారు.

నేడు అన్నదాత 'సుఖీభవ' నగదు జమ

- సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించి మంత్రులు గొట్టిపాటి, డోలా

ప్రజాశక్తి-దర్శి

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దర్శి మండల పరిధిలోని తూర్పు వీరాయపాలెం గ్రామానికి శనివారం రానున్నారు. ఈ సందర్భంగా రైతులకు అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించిన నగదును రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే రూ.2000, రాష్ట్ర ప్రభుత్వ నుంచి రూ.5000 కలిపి మొత్తం రూ.7000 జమ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి సభకు సంబంధించిన ఏర్పాట్లను టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత సాగర్‌తో కలిసి మంత్రి గొట్టిపాటి, రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్, సభా వేదికను పరిశీలించారు. అనంతరం మంత్రి గొట్టిపాటి విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.7000 వంతున నగదు జమ చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలా వీరాంజనేయస్వామి మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం రైతులకు ఏమి చేయకుండానే రెచ్చగొడుతుందన్నారు. పొగాకు రైతులను ఆదుకొనేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందన్నారు. టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సభకు నియోజకవర్గ పరిధిలోని రైతులందరూ హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, అగ్రిటెక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎఎంసి చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలన

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకుడు పర్యటన సంబంధించి ఏర్పాట్లను ఎస్‌పి ఎఆర్. దామోదర్ పరిశీలించారు. టిడిపి యువ నాయకుడు కడియాల లలిత సాగర్‌తో మాట్లాడి ఏర్పాట్లు గురించి ఎస్‌పి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సభా వేదిక, హెలిప్యాడ్ స్థలాలను పరిశీలించారు. డిఎస్‌పి లక్ష్మీనారాయణకు ఏర్పాట్లపై సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రిటెక్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాపారావు, దర్శి ఎఎంసి చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందితో సమావేశం

అనంతరం దర్శిలోని పిటిఎస్ కళ్యాణ మండపంలో పోలీస్ యంత్రాంగంతో ఎస్‌పి ఎఆర్.దామోదర్ సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శి డిఎస్‌పి లక్ష్మీనారాయణ, ఒంగోలు డిఎస్‌పి ఆర్. శ్రీనివాసరావు, మార్కాపురం డిఎస్‌పి నాగరాజు, ఎఎస్‌పి ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర, దర్శి సిఐ వై.రామారావు, ఎస్ఐ ఎం.మురళి, జిల్లా పరిధిలోని పలువురు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్పాట్లపై చర్చిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు

సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-దర్శి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శి పర్యటనకు వస్తున్నారు. అందులో భాగంగా టిడిపి దర్శి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలితసాగర్ ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. శనివారం ఉదయం 11 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకుడు దర్శిమండలం వీరాయపాలెంలో నిర్వహిస్తున్న అన్నదాన సుఖీభవ కార్యక్రమంలో పాల్గొనేందకు వస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకెస్‌పి ఎఆర్.దామోదర్ శుక్రవారం పరిశీలించారు. సిఎం పర్యటన సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేశ్వరరావు సూచన, సలహాలు అందించారు. సిఎం పర్యటన సందర్భంగా అభిమానులు పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. గ్రామాల్లోని ప్రజలు చంద్రబాబు సభకు వచ్చేలా స్థానిక నాయకులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసులు సభా ప్రాంగణం, హెలి ప్యాడ్ వద్ద బారి కేడ్లను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత సాగర్ అధికార యంత్రాంగంతో మమేకమై ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు నిత్యం ఏర్పాట్లు పరిశీలిస్తూ కృషి చేశారు. సిఎం సభకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక నాయకులు తెలిపారు.

ముస్తాబైన సభావేదిక